Downloaded From: http://iasexamportal.com

CS (Main) Exam:2015

C–AVZ–O–SMHC

# TELUGU

**( Compulsory )**

| Time Allowed : Three Hours | Maximum Marks : 300 |
|---|---|

## QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

**Please read each of the following instructions carefully before attempting questions**

All the questions are to be attempted.

The number of marks carried by a question/part is indicated against it.

Answer must be written in TELUGU (Telugu script) unless otherwise directed in the question.

Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.

Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.



Downloaded From: http://iasexamportal.com

Downloaded From: http://iasexamportal.com

**1.** ఈ క్రింది అంశాలలో <u>ఒకదానిని</u> గురించి సుమారు ఆరువందల *(600)* పదాలలో వ్యాసరచన చేయండి : 100

*(a)* యువజనులలో పెరుగుతున్న అలజడి.

*(b)* విజయానికి తొలిమెట్టు పరాజయమే.

*(c)* చదివే అలవాటు నేడు తగ్గిపోతున్నదా?

*(d)* సమాజంలో మూఢనమ్మకాలపై ప్రతిఘటన

**2.** ఈ క్రింది ప్రస్తావికను శ్రద్ధగా చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను యుక్తరీతిని క్లుప్తంగా వ్రాయండి : 12×5=60

భారతదేశంలోని కళాశాలల నుంచి ఉత్తీర్ణులై వస్తున్న వారిలో ఏకంగా 80 శాతం మంది ఉద్యోగాలకు అనర్హులని నివేదికలు ఉగ్గడిస్తున్నాయి. యువతరంతో నిత్యపరిచయం వల్ల నేనీ అంకె సరికాదని విభేదిస్తాను. యువతతో పరస్పర సల్లాపం చేస్తున్న నేను వారి బాధ్యతారాహిత్యాన్ని, తప్పించుకు తిరగటాన్ని పురస్కరించుకొని వీరిలో 90 శాతం దాకా యువతీయువకులు ఎటువంటి ఉపాధికల్పనకూ తగినవారు కారని తప్పక చెప్పగలను. ఎందుకోగాని అవిధేయతను, దుష్ప్రవర్తనను ఆత్మవిశ్వాసమని పొరబడుతున్నారు. పుష్కలమైన ధనార్జన తప్ప వేరేమీ చేయాలనుకోవటం లేదు.

వీరందరూ పనికిరాని వారని కాదు; చాలా మంది మంచి ఇంగ్లీషు మాట్లాడుతూ అంతులేని ఆత్మవిశ్వాసాన్ని కలిగినవారే. సెల్‌ఫోన్లలో రింగ్‌టోన్లు, సినిమాలు, హాస్యోక్తులు తెలిసిన వారే. కొంచెం అంతకు మించి ముందుకు సాగామో, నాకేసి కాంతివిహీనంగా చూస్తారు. ప్రసార మాధ్యమాల ప్రచారపు అట్టహాసం, జీతాల సర్వేక్షణల సమాచారం పుణ్యమా అని ఎడాపెడ్డా డబ్బు సంపాదించాలన్న లక్ష్యమే తప్ప అంత పెద్ద మొత్తంలో ధనార్జన చేయుటానికి ఆవశ్యకమైన నైపుణ్యం ఉండదు. వారి డిగ్రీల విద్యార్హత అనుమానాస్పదమే. పట్టభద్రత నాడు చదివిన పాఠ్యాంశాలలో నుంచి కొన్ని ప్రశ్నలను అడిగి చూడండి: వెంటనే తడబడటం మొదలవుతుంది. ఆపైని అదనంగా చదివినదంటేనో, పనికివచ్చేదేదీ చదివినట్లే ఉండరు. ఇవిగాక వేరే ప్రశ్నలూ తలెత్తుతాయి. నీతివర్తనను గురించో, సత్ప్రవర్తనను గురించో, మీరే విషయమై ప్రావీణ్యాన్ని గడించారనో, తీరిక సమయాలలో కాలం ఎలా గడుపుతున్నారనో ప్రశ్నలడుగుతాను. అంతదాకా ఆత్మవిశ్వాసం ఉట్టిపడుతున్న ఈ నవ యువతీ యువకులు నన్ను చుట్టుముట్టి, దిక్కుతోచని చూపులతో "ఈ ప్రశ్నలకు నేనేమని సమాధానం చెప్పాలి?" అన్నట్లు చూస్తారు.

అయితే ఇది వారి జీవితం; తమగురించి వారే నాకు తెలియజేయాలి – అని వివరించటం వల్ల ప్రయోజనమేమీ ఉండదు. వాళ్ళకు సమయానుకూలంగా ఏదో ఒకటి చెప్పేందుకు రూపొందిన సమాధానాలు మాత్రమే కావాలి. 'ఒకటికి పదిసార్లు అభ్యాసం చేసి అది నా సొంత సమాధానమేనని నమ్మించగలను' అనుకొంటారు. రాత్రికి రాత్రి ఈ యువజనులందరూ శ్రద్ధగల పాఠకులు, గిటార్ వాదనులు, బాట్స్‌మెన్‌గా తారాస్థాయికి చేరుకొన్నవారు, కాదంటే నటీనటులూ కూడా అయిపోతారు. వీరు చెప్పే వచ్చీరాని కట్టుకథలను నమ్మేవారుంటారా అని నేను విస్తుపోతుంటాను.

భారతదేశం ముందంజ వేస్తున్న తరుణంలో నిష్క్రియంగా సుఖజీవనం గడపటం తప్ప మరే ఆలోచనా లేని ఒక తరాన్ని మనము రూపొందించాము. ఏ దార్శనికతా లేక, అంకితభావమూ ధర్మవర్తనా లేక నిలకడ లేని తిరుగుడురాళ్ళ వంటివారిని సృష్టిస్తున్నట్లు అనిపిస్తోంది. త్యాగశీలంతో సత్ప్రయోజకులైన కార్యశీలురుగా ఉంటారా? ఏదీ మీ మీదికి రాకుండా చూసుకొంటారా? అంటే, తప్పించుకు తిరగటమే ధన్యత అని వీరిలో చాలామంది బదులిస్తారు. యౌవనంలో ఉన్నప్పుడు మీ ఆలోచనల్లో పస లేదనిపించినా, ఒక నిబద్ధతతో నిలబడాలన్న ఆదర్శం ఎంతో కొంత మీలో ఉండాలి. ఈ రోజుల్లో యువజనులు ఏ సామాజికాదర్శానికీ దీక్షతో



Downloaded From: http://iasexamportal.com

Downloaded From: http://iasexamportal.com

కట్టుబడి ఉండరు. ముక్కున బట్టిన సమాధానాలను ఏకరువు పెడుతుంటే, వింటున్న నాకు వీళ్ళ సరికొత్త మంత్రమల్లా ఉబ్బోకవే అని అర్థమవుతుంటుంది. అంతకు మించి ఎవరైనా ఏదైనా అర్థవంతంగా మాట్లాడితే కాలం చెల్లిన సరుకని అనుకొంటారు.

(a) యువజనులు ఉద్యోగానర్హులుగా రూపొందటానికి గల కారణాలేమిటి?

(b) రచయిత నుంచి ఈనాటి యువతకు కావలసినదేమిటి?

(c) రచయిత ఉద్దేశానుసారం నేటి యువతీయువకుల ఏకైక లక్ష్యం ఏమిటి?

(d) ఈనాటి యువతరం జపిస్తున్న సరిక్రొత్త మంత్రం ఏదనిపిస్తోంది?

(e) ఆదర్శవాదం పట్ల ప్రస్తుత యువతరవు దృష్టికోణం ఏమిటి?

**3.** ఈ క్రింది ప్రస్తావికను మూడవ వంతు పరిణామానికి కుదించండి. దానికి శీర్షిక అవసరం లేదు. ఈ సంక్షిప్త రచన మీ సొంత మాటల్లోనే ఉండాలి: 60

దేశరక్షణ విషయమై స్వయం ప్రతిపత్తిని సాధించి విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించటం కేవలం ఆర్థిక, వ్యూహాత్మక కారణాల వల్ల అభిలషణీయం మాత్రమే గాక నేడొక ముఖ్యావశ్యకత అయింది. ప్రభుత్వం మన సాయుధ దళాల అవసరాల కోసం బహులోత్పాదన శక్తి కలిగిన ఆయుధనిర్మాణ కర్మాగారాలను, ప్రభుత్వ రంగ సంస్థలను నెలకొల్పింది. ఏది యేమైనా, వివిధ రక్షణ పరికరాల ఉత్పాదక శక్తిని, సమర్థతను అభివృద్ధిపరిచేందుకు భారతీయ ప్రైవేటు రంగ సంస్థల పాత్రను విస్తరింపజేయవలసి ఉన్నది. 'మేక్ ఇండియా' (భారతదేశంలో తయారీ) పేరుతో వివిధ వస్తువుల జాతీయోత్పత్తిని ప్రోత్సహించటానికి ఎంతో ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందింపబడింది. ఈ రక్షణ సాధనసామగ్రి తయారీ అవసరం దేశంలోని తక్కిన రంగాలలో కంటె ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేసేందుకే గాక జాతీయ భద్రత నిమిత్తమై కూడా ఆవశ్యకమై ఉన్నది.

ప్రభుత్వం ఒక్కటే వినియోగదారు కావటం వల్ల ఈ 'భారతదేశంలో తయారీ' కార్యక్రమం రక్షణ రంగానికి ఆవశ్యకం కాగల వనరుల సేకరణ విధానంపై ఆధారపడి ఉంటుంది. దేశంలోని రక్షణ పరిశ్రమను ప్రోత్సహించే ప్రభుత్వ విధానం కారణంగా రక్షణ పరికరాల కొనుగోలు విధానంలో '(దేశీయ వస్తువుల) కొనుగోలు', '(దేశీయ వస్తువుల) కొనుగోలుతోనే తయారీ' అన్న పద్ధతిలో సమకూర్చుకోవటానికి '(విదేశీ) కొనుగోలు' కంటె అధిక ప్రాధాన్యం లభించింది. జాతీయ పరిశ్రమలకు సహకారకంగా ఆవశ్యక వ్యవస్థలను రూపొందించి దేశంలోనే తయారీ చేసేందుకు ప్రథమావకాశాన్ని కల్పించటం వల్ల రానున్న రోజుల్లో దిగుమతి అన్నది మరింత అరుదవుతుంది. భారతదేశ నిర్మాణ సంస్థలలో ప్రస్తుతం సాంకేతికపరంగా తగినంత సమర్థత ఉండకపోవచ్చును కనుక, అవి విదేశీ సంస్థలతో ఒప్పందాలను కుదుర్చుకొని సంయుక్త కార్యాచరణకు, సాంకేతిక విజ్ఞానం సరఫరాకు, జమిలి నిర్వహణకు ఒప్పందాలు చేసుకోవటం ప్రోత్సహింప బడుతున్నది.

దేశీయ పారిశ్రామిక సంస్థలు రక్షణ రంగంలో ప్రవేశించాలంటే నిన్న మొన్నటివరకు లైసెన్సులను జారీచేయటం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్.డి.ఐ.)కి కట్టుబాట్లు మొదలైన అవరోధాలెన్నో ఉండేవి. ఈ రంగంలో విదేశీ పెట్టుబడిని ఆకర్షించేందుకు రక్షణ పరికరాల ఉత్పాదన విషయమై ఎంతో చొరవతో విధానంలో సరిక్రొత్త మార్పులు చేయబడ్డాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడిని ప్రోత్సహించేందుకు ఎఫ్.డి.ఐ. విధాన పాలక వ్యవస్థను పూర్తిగా సరళీకరించినందువల్ల యంత్రపరికరాలు, విడి పనిముట్లు, ముడిసరుకు, సరీక్షా సాధనాలు, ఉత్పాదక సామగ్రి మొదలైన వాటిని ఈ పరిధి నుంచి తొలగించారు. ఇటువంటి పరికరాలను నిర్మింపదలచిన కంపెనీలకు ఇకపై పారిశ్రామిక లైసెన్సుల అవసరం ఉండదు.



Downloaded From: http://iasexamportal.com

Downloaded From: http://iasexamportal.com

దేశీయ, విదేశీయ పెట్టుబడిదారులకు రక్షణరంగంలో ఇదొక మహత్తరావకాశం. ఒకవైపు ప్రభుత్వం విధానాలలో క్రొత్త మార్పులను చేసి ఆవశ్యక వస్తువుల కొనుగోలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో సహా పెట్టుబడికి అవకాశం, లైసెన్సింగు విధానం, ఎగుమతులకు వసతి మొదలైన సౌకర్యాలను కల్పిస్తుండగా పారిశ్రామిక సంస్థలు సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికొని సాంకేతికవిజ్ఞానం, ఆవశ్యకమైన పెట్టుబడులు మొదలైన విషయాలలో ఎప్పటికప్పుడు అభ్యున్నతిని సాధింపవలసి ఉన్నది. సాంకేతిక విజ్ఞానం, పెద్ద మొత్తాలలో పెట్టుబడి అవసరమైన ఈ రక్షణరంగం వినూత్న ధోరణిలో పురోగమింపవలసి ఉన్నది. పరిశోధన, పురోభివృద్ధి మరింత పెంపొంది, అత్యాధునిక కళాత్మక తయారీ శక్తిపై ఇతోధికంగా దృష్టి నిలపాలి. దేశీయ పరిశ్రమ ఉన్నతిని పొంది, జాతీయ-ప్రైవేటు రంగాలలోని అన్ని ఉత్పాదక సంస్థల ప్రగతికి సామ్యవైషమ్యాలు లేని వాతావరణాన్ని రూపొందించాలి. (330 words)

**4.** ఈ క్రింది తెలుగు ఖండికను ఆంగ్లంలోనికి అనువదించండి : 20

అరేబియాలో అత్యధికభాగం ఎడారి. ఇసుక, రాళ్ళు తప్ప ఇక్కడేమీ ఉండదు. ఇసుక ఎంత వేడిగా ఉంటుందంటే, పగటి పూట వట్టి కాళ్ళతో దానిపై నడవలేరు. ఈ ఎడారిలో నేల అట్టడుగు నుంచి – ఎంత అడుగునుంచి అంటే, సూర్యుడు సైతం ఎండింపలేనంత లోతుల నుంచి ఉబికిన నీటి ఊటలు అక్కడక్కడ కనుపిస్తుంటాయి. ఒక ఊటనుంచి మరొకటి ఎంతో దూరంగా ఉన్నా, అవీ కొన్నే అయినా, జలధార పొంగివచ్చినప్పుడు వాటి చుట్టూ ఎంతో ఎత్తైన చెట్లు మహితశోభాయమానంగా పెరిగి, పచ్చదనం వెల్లివిరిసే చోట్ల చల్లనైన నీడను ప్రసాదిస్తాయి.

పట్టణవాసులు కాని అరేబీయులు ఏడాది పొడుగునా ఈ ఎడారిలో నివసిస్తుంటారు. వారు తమ గొఱ్ఱెలు, ఒంటెలు, గుఱ్ఱాల కోసం గడ్డి, నీరు లభించే జలాశయాలలో ఒక చోటినుంచి మరొక చోటికి త్వరితగతిని, సులభంగా ప్రయాణించేందుకు అనువుగా క్షణంలో వేసి, మరుక్షణంలో తీసేవేయగల డేరాలలో నివసిస్తుంటారు. ఈ ఎడారి అరేబీయులు విరగబండి తీయనైన అత్తిపండ్లనూ; తాళవృక్షాల వంటి చెట్లపై పండిన ఖర్జూర ఫలాలను ఎండబెట్టి ఏడాది మొత్తం ఆహారంగా స్వీకరిస్తుంటారు.

ప్రపంచంలోని ఉత్తమాశ్వాలు ఈ అరబ్బుల వద్ద ఉంటాయి. అశ్వారోహణమంటే వీరికి భార్య అంటేనూ, పిల్లలంటేనూ ఉన్నంత ప్రేమాతిశయం. మనోహరమైన అశ్వాన్ని కంటె వారికి సమున్నతదేహాన్ని కలిగి, బలిష్ఠంగా ఉండే ఒంటె మరింత ఉపయోగకరం. ఒక ఒంటె ఏకంగా రెండు గుఱ్ఱాలు మోయగలిగినంతో, అంతకంటె ఎక్కువో మోయగలదు. దానిపై తన వస్తుసామగ్రిని ఎక్కించి, తానూ ఎక్కి, 'ఎడారి ఓడ' అని పిలుచుకొనే ఆ ఒంటెపై ఎక్కి, అతను ఎడారి వెంబడిని మైళ్ళకు మైళ్ళు ప్రయాణింపగలడు.

**5.** ఈ క్రింది ఆంగ్ల ప్రస్తావికను తెలుగులోనికి అనువదించండి : 20

Language and communication are something that children learn by talking to one another. But schools consider this an act of indiscipline. Instead, we have a special grammar class to learn language! One educationist remarked, "It is nice that children spend just a few hours at school. If they spend all 24 hours in schools, they will turn out to be dumb!" In most schools, teachers talk, children listen. The same is true for other skills also. Children learn a great deal without being taught, by tinkering and pottering on their own.



Downloaded From: http://iasexamportal.com

Downloaded From: http://iasexamportal.com

Changes in the school system, if they are to be of lasting significance, must spring from the actions of teachers in their classrooms, teachers who are able to help children collectively. New programmes, new materials and even basic changes in organizational structure will not necessarily bring about healthy growth. A dynamic and vital atmosphere can develop when teachers are given the freedom and support to innovate. One must depend ultimately upon the initiative and respectfulness of such teachers and this cannot be promoted by prescribing continuously and in detail what is to be done.

In education, we can cry too much about money. Sure, we could use more, but some of the best classrooms and schools I have seen or heard of, spend far less per pupil than the average in our schools today. We often don't spend well what money we have. We waste large sums on fancy buildings, unproductive administrative staff, on diagnostic and remedial specialists, on expensive equipment that is either not needed, or underused or badly misused, on tons of identical and dull textbooks, readers and workbooks, and now on latest devices like computers. For much less than what we do spend, we could make our classrooms into far better learning environments than most of them are today.

**6.** *(a)* ఈ క్రింది పదాలను మీ సొంత వాక్యాలలో ప్రయోగించండి : 2×5=10

*(i)* పరశురామ ప్రీతి

*(ii)* నేతి బీరకాయ

*(iii)* తెరచిరాజు

*(iv)* భగీరథ ప్రయత్నం

*(v)* పుక్కిటి పురాణం

*(b)* ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి : 2×5=10

*(i)* పండితుడు

*(ii)* పెండ్లి

*(iii)* ఋషి

*(iv)* కన్ను

*(v)* గుడి



Downloaded From: http://iasexamportal.com

Downloaded From: http://iasexamportal.com

(c) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థక పదాలను వ్రాయండి : 2×5=10

(i) నెమ్మది

(ii) తడి

(iii) స్థూలము

(iv) ఆరోగ్యము

(v) ప్రాచీనము

(d) ఈ క్రింది పదాలలోని తప్పులను సవరించండి : 2×5=10

(i) జనార్ధనుడు

(ii) ధనుంజయుడు

(iii) సీతలము

(iv) దర్మవిగ్రహుడు

(v) విధ్యారంబము

★ ★ ★



Downloaded From: http://iasexamportal.com




## What you will get:

- 100% G.S. Syllabus Covered
- 8+ Booklets
- More Than 2500+ Pages
- Guidance & Support from Our Experts

## Our Objectives:

- Firstly to cover 100% civil service Mains examination (IAS) syllabus.
- Secondly to compile all the required study materials in a single place, So to save the precious time of the aspirants.

**For More Information Click below Link**

http://iasexamportal.com/civilservices/study-kit/gs-mains




# General Studies Test Series for IAS Mains Examination

## What you will get:

- **Login id & Password for online discussion**
- **Question Papers ( 12 Mock Tests : PDF File )**
- **Evaluated Answer Booklet by experts with proper feedback, comments & guidance.**
- **Answer format ( Synopsis ) of Mock Test paper**
- **Comprehensive analysis of previous year questions &**
- **Mode of Discussion: Email ,Telephonic and Online Discussion**
- **Value Addition material like**

  a. **Current General Studies Magazine**
  b. **Solved papers of General Studies Mains 2013**
  c. **Categorised question papers of last ten years of General Studies Mains Exam**
  d. **Trend Analysis**

## For More Information Click below Link

http://iasexamportal.com/civilservices/test-series/ias-mains-gs




# Online Coaching for IAS Mains General Studies I, II, III & IV (Combo)

## What you will Get (?)

- General Studies (Paper – I, II, III & IV) Online 100 % Reading Material of the Syllabus (Which can be saved easily)
- Slides (For Giving Summary of Each Topics)
- Categorized Unit and Sub-Unit Wise Question Papers of General Studies
- Current General Studies Magazine (Indispensable Magazine for General Studies)
- Daily Answer Writing Challenge for IAS Mains Contemporary Issues
- It is full of tips on areas of emphasis, caution while reading and writing , how to write the answer (?) .
- Model Test Question Paper for General Studies - I, II, III and IV for Mains Exam

- Online and Telephonic interaction with the course director, and continuous evaluation through a regular online writing session in every chapter and topic.

**For More Information Click below Link**

http://iasexamportal.com/civilservices/courses/ias-mains-gs-combo